# కేటీఆర్‌ను మరోసారి ఆశీర్వదించండి



సిరిసిల్ల రూరల్: జిల్లెల్లలో ఇంటింటా ప్రచారం చేస్తున్న సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మధు, విండో చైర్మన్ భాస్కర్‌గౌడ్, నేతలు



చిన్నలింగాపూర్ కొనుగోలు కేంద్రం వద్ద ప్రచారం చేస్తున్న ఎంపీపీ మానస, ఏఎంసీ చైర్ పర్సన్ సరస్వతి, ప్రజాప్రతినిధులు

- ఎంపీపీ మానస, ఏఎంసీ చైర్ పర్సన్ సరస్వతి, నేతలు
- బీఆర్ఎస్ నేతల ప్రచారం

సిరిసిల్ల రూరల్, నవంబర్ 6: మంత్రి కేటీఆర్‌ను మరోసారి పెద్ద మనస్సుతో ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపించాలని తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస, ఏఎంసీ చైర్ పర్సన్ పూసపల్లి సరస్వతి విజ్ఞప్తి చేశారు. తంగళ్లపల్లి మండలం చిన్న లింగాపూర్‌లో సోమవారం ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేశారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. అభివృద్ధి ప్రదాత కేటీఆర్‌ను లక్షకుపైగా మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మాసిరెడ్డి అవినాష్‌రెడ్డి, ఎంపీటీసీ బైరినేని రాము, ఏఎంసీ డైరెక్టర్ శ్యాగ దేవేందర్, మాజీ డైరెక్టర్ ఏనుగు రాజేశ్వర్‌రావు, గ్రామాధ్యక్షుడు రేగుల అనిల్, మహిమల మోహన్‌రెడ్డి, భిక్షపతి ఉన్నారు. అదేవిధంగా తంగళ్లపల్లి, జిల్లెల్ల, చింతల ఠాణా, బాలమల్లుపల్లెతోపాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, సింగిల్‌విండో చైర్మన్ కోడూరి భాస్కర్‌గౌడ్, సర్పంచ్ అంకారపు అనిత, మాజీ మండలాధ్యక్షుడు అంకారపు రవీందర్, పడిగెల రాజు, పుర్మాణి రాంలింగారెడ్డి, కోడం సంధ్యారాణి, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, బండి జగన్, సద్ద రోజా, ఎండీ హమీద్, క్యారం జగత్, రామాగౌడ్, వెంకటరంగం, చందు, అనిల్, రంగు ప్రసాద్ తదితరులు ఉన్నారు.

### భారీ మెజార్టీకి సహకరించాలి

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 6: నియోజకవర్గంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన అభివృద్ధిని చూసి మరో మారు భారీ మెజార్టీ రావడానికి సహకరించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల కేంద్రంతో పాటు, నారాయణపూర్, అక్కపల్లి, దుమాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు మజీద్, పందిల్ల నాగరాణి, ఎండపల్లి క్రాంతి, నిమ్మ మల్లారెడ్డి, దొనుకల రామచంద్రం, శ్యామ మంజుల, రాపోలు బాబు ఉన్నారు.

### అభివృద్ధి ప్రదాతను గెలిపించాలి

ముస్తాబాద్, నవంబర్ 6: అభివృద్ధి ప్రదాత, బీఆర్ఎస్ సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం చేశారు. మంత్రి కేటీఆర్ చేసిన అభివృద్ధి పనులు, బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు వివరిస్తూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకుడు రాచమడుగు సంతోష్‌రావు, పట్టణాధ్యక్షుడు నర్సింహారెడ్డి, సర్పంచ్ గాండ్ల సుమతి, ముస్తాబాద్ సహకార సంఘం చైర్మన్ అన్నం రాజేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మట్ట రాజిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ శీలం జానాబాయి, ఎండీ సర్వర్ పాషా, గుర్రాల రమేశ్‌రెడ్డి, రాసమడుగు సంతోష్‌రావు, బాలసాని శ్రీనివాస్, చెవుల మల్లేశ్ యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యుడు సతీశ్, పల్లె సత్యం, ఎండీ నవాజ్, కోఆప్షన్ సభ్యులు ఎండీ సాదుల్ పాషా, ఎండీ అన్వర్, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ముస్తాబాద్: ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు




ఎల్లారెడ్డిపేట: నారాయణపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

# స్వచ్ఛందంగా ఆత్మీయ సమ్మేళనానికి తరలిన యువకులు





గంభీరావుపేట: గజసింగవరంలో యూత్ సభ్యులతో కొండూరి రవీందర్‌రావు, చీటి నర్సింగరావు, సిరిసిల్ల రూరల్: నేరెల్ల నుంచి బైకులపై ర్యాలీగా వెళ్తున్న బీఆర్ఎస్ యూత్ నేతలు



ముస్తాబాద్: కేసీఆర్, కేటీఆర్ ఫ్లెక్సీ వద్ద బీఆర్ఎస్ యువజన నాయకులు

గంభీరావుపేట, నవంబర్ 6: ఎల్లారెడ్డి పేటలో నిర్వహించిన మంత్రి కేటీఆర్ యువ సమ్మేళనానికి మండలంలోని ఆయా గ్రామాల నుంచి యూత్ సభ్యులు స్వచ్ఛందంగా తరలి వెళ్లారని నాప్స్ కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. గజసింగవరం నుంచి సమ్మేళనానికి తరలిన యూత్ సభ్యుల బైక్ ర్యాలీని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చీటి నర్సింరావుతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. యువతకు ఆదర్శంగా మంత్రి కేటీఆర్ నిలుస్తున్నారని, గ్రామాల్లోని యువత భారీ సంఖ్యంలో సమ్మేళనానికి ఉత్సాహంతో తరలిరావడం అభినందనీయమని కొనియాడారు. నాయకులు ఉన్నారు.

### ఎల్లారెడ్డిపేటకు తరలిన యువత

ముస్తాబాద్, నవంబర్ 6: ఎల్లారెడ్డిపేటలో సోమవారం జరిగిన యువ ఆత్మీయ సమ్మేళన సభకు ముస్తాబాద్ మండలం నుంచి భారీ సంఖ్యలో యువకులు బైకులపై ర్యాలీగా తరలివెళ్లారు. రామన్న విజయాన్ని కోరుతూ ఆయా గ్రామాల్లో ప్రచారం చేస్తూ సభకు చేరుకున్నారు.

### సమ్మేళనానికి తరలినయువత

సిరిసిల్ల రూరల్, నవంబర్ 6: తంగళ్లపల్లి మండలంలోని 30 గ్రామాల్లోని యువకులు ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలివెళ్లారు. ఎల్లారెడ్డిపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ యువ ఆత్మీయ సమ్మేళానానికి బీఆర్ఎస్‌వై నేతలు బైక్‌లపై ర్యాలీగా వెళ్లారు. జై కేసీఆర్..జై కేటీఆర్..జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు.

## పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకోవాలి

కలెక్టరేట్, నవంబర్ 6: 40 శాతం ఆపై అంగవైకల్యం కలిగిన దివ్యాంగులు, 80 ఏళ్ల పైబడిన ఓటర్లు, అత్యవసర సర్వీసుల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగ్ హాలులో పోస్టల్ బ్యాలెట్ అంశంపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో ఇప్పటికే ఎన్నికల విధులు, అత్యవసర సర్వీస్‌లో ఉన్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఫారం -12డీ సంబంధిత శాఖల అధికారులు అందజేశారన్నారు. ఈ నెల 24, 25, 26 తేదీల్లో అంగవైకల్యం కలిగిన దివ్యాంగులు, 80 ఏళ్లు పైబడిన వృద్ధుల ఓటర్ల ఇంటి వద్దకే వచ్చి వారు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఇస్తామని చెప్పారు. దరఖాస్తు స్వీకరణ అనంతరం రిటర్నింగ్ అధికారి దరఖాస్తులోని వివరాలను ఓటరు జాబితాలోని వివరాలతో సరిపోల్చిన తర్వాత అర్హత గల ఓటర్ల జాబితాలను తయారు చేస్తారని చెప్పారు. సంబంధిత నియోజకవర్గం పరిధిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోస్టల్ ఓటింగ్ సెంటర్లలో మూడు రోజుల్లో నిర్ధారించిన సమయంలో వారికి అనుకూలమైన రోజు ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది కూడా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, రిటర్నింగ్ అధికారులు ఆనంద్‌కుమార్, మధుసూదన్, భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ గంగయ్య, నోడల్ అధికారులు లక్ష్మీరాజం, రవీందర్, శ్రీనివాస్, ఎండీ రఫీ, దశరథం పాల్గొన్నారు.

## జీవన నైపుణ్యాల పెంపుదలకు దోహదం

కలెక్టరేట్, నవంబర్ 6: జిల్లాలోని కేజీబీవీ విద్యా సంస్థల్లో 6-12 తరగతి చదువుతున్న గ్రామీణ ప్రాంత కిశోర బాలికల కోసం జీవన నైపుణ్యాలు పెంపొందించడానికి టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌తో కుదుర్చుకున్న ఒప్పందం దోహదం చేస్తుందని కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ సిబ్బంది జిల్లాలోని కేజీబీవీలో వారం రోజుల అధ్యయన ఫలితాలను కలెక్టర్, మహిళా శిశు సంక్షేమ, విద్యా శాఖ అధికారులకు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒత్తిడిని ఎదుర్కోవడం, కమ్యూనికేషన్ స్కిల్స్, నిర్ణయం తీసుకోవడం, సమస్యకు పరిష్కారం ,నాయకత్వం, నిర్వహణ, జీవన నైపుణ్యాల పెంపుదలకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో టాటా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ జోసెఫ్ ఆంథోనీ, కోఆర్డినేటర్ వర్షిత, డీఈవో రమేశ్‌కుమార్, సంక్షేమాధికారి లక్ష్మీరాజం, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్‌జిల్లా సైబర్ దొంగల అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, నవంబర్ 6: విలాసవంతమైన జీవితాన్ని గడపడానికి బ్యాంక్ రుణాలు, ఆన్‌లైన్ ఉద్యోగాలపేరుతో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో అంతర్ జిల్లా సైబర్ నేరస్తుల అరెస్టు వివరాలను వెల్లడించారు. నల్లగొండ జిల్లా దామాడిచెర్ల మండలానికి చెందిన ధనవాత్ రమేశ్ వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవారు. అనంతరం హైదరాబాద్‌లో కారు డ్రైవర్‌గా ఉద్యోగం చేస్తూ వచ్చిన డబ్బులు సరిపోకపోవడంతో తనకు అంతకు ముందు ఏజెంటుగా అనుభవం ఉన్న 'జస్ట్ డయల్ యాప్' ద్వారా లోన్‌కోసం రిజిస్టర్ చేసుకున్న వారి ఫోన్ నంబర్లు తీసుకుని మోసాలకు పథకం రచించాడు. ఇందులో భాగంగా తన స్వగ్రామానికి చెందిన ధనవాత్ రాజుతో కలిసి రకరకాల ఫోన్ నంబర్లతో ఆయా నంబర్లకు ఫోన్లు చేసి రుణాలు ఇప్పిస్తామని నమ్మబలికించి వచ్చిన డబ్బులతో గోవా ఇతర రాష్ట్రాలకు వెళ్తూ విలాసవంతమైన జీవితం గడుపుతున్నాడు. గంభీరావుపేటకు చెందిన ముక్తవరం పద్మావతికి ఫోన్ చేసి ఎస్‌బీఐ మాదాపూర్ బ్రాంచ్ నందు రూ. 26 లక్షలు రుణం ఇప్పిస్తామని అందు కోసం మొదటగా ప్రాసెసింగ్ ఫీజు పేరిట రూ. 3,58,795 తమకు చెందిన బ్యాంక్ నంబర్ ద్వారా తీసుకున్నారు. మళ్లీ ఇటివల రూ. 22వేలు పంపించమని కోరగా అనుమానం వచ్చిన బాధితురాలు గంభీరావుపేట స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో సైబర్ క్రైమ్ ఆర్ఎస్ఐ జూనైద్, ఎస్ఐ మహేశ్ ఆధ్వర్యంలో స్పెషల్ టీం లింగన్నపేటలో నిందితులను అరెస్టు చేసి, కారు, 4ఏటీఎం కార్డులు, 4 మొబైల్ ఫోన్లు, చెక్ బుక్కులు, రూ. 1,50,000 స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. నిందితులపై ఇప్పటికే ఉద్యోగాల పేరిట మోసం చేసిన 20 కేసులు, రుణాలు ఇప్పిస్తామని పలు జిల్లాలో 15 కేసులు నమోదయినట్లు వెల్లడించారు. ఇక్కడ డీఎస్పీ ఉదయ్‌రెడ్డి, సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్ఐ మహేశ్, ఆర్ఎస్ఐ జూనైద్, సిబ్బంది ఉన్నారు.